ప్రజాశక్తి

బుధవారం 26 నవంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా

నేడు బైక్ ర్యాలీ

సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనల నేపథ్యంలో, ఒంగోలులో బుధవారం నిర్వహించే నిరసన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా మరియు కేంద్ర కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ మేరకు మంగళవారం నాడు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, రైతు-కూలీ సంఘం నాయకులు ఎస్ లలిత కుమారి, కోడూరి నాంచార్లు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండగుంట సుబ్బారావు, కార్మిక సంఘాల నేతలు భీమవరపు సుబ్బారావు, కొత్తకోట వెంకటేశ్వర్లు,ఎం రమేష్, ఎం ఎస్ సాయి, ఆర్ మోహన్ సంయుక్త ప్రకటనలో కోరారు. 2021 డిసెంబర్ 9న కేంద్రం ఇచ్చిన హామీల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పంటల సేకరణ నుంచి ప్రాసెసింగ్, విలువ జోడింపు, అమ్మకాల వరకు వ్యవస్థను రైతులకు మిగులు వచ్చేలా పునర్వ్యవస్థీకరించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాలను సమగ్రంగా మాఫీ చేయాలని, రిజర్వ్ బ్యాంక్ మిగులు నిధులను నాబార్డ్‌కు తరలించి వ్యవసాయరంగానికి బలం చేకూర్చాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను పూర్తిగా అడ్డుకోవాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరించేవిగా మారాయని, వాటిని తక్షణం ఉపసంహరించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.

బుధవారం ఉదయం 10.30 గంటలకు కర్నూలు రోడ్ ఫ్లైఓవర్ వద్ద బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఆర్టీసీ బస్టాండ్, అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్, పాత మార్కెట్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్, చర్చి సెంటర్ కలెక్టరేట్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రజలు, రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

మార్కాపురం జిల్లాకు

గ్రీన్‌సిగ్నల్



- నాలుగు నియోజకవర్గాలతో కొత్త జిల్లా
- ఆఖరి నిమిషంలో ప్రకాశం జిల్లాలోకి దర్శి..
- అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు కూడా విలీనం
- రెవెన్యూ డివిజన్‌గా 'అద్దంకి'
- పెరగనున్న పాలనా సౌలభ్యం..
- తీరనున్న పశ్చిమప్రాంత ప్రజల ఆకాంక్ష

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల్లో ఇచ్చిన హామీకి ఏడాదిన్నర పట్టింది. ఎట్టకేలకు జిల్లాల పునర్విభజనపై సిఎం చంద్రబాబు మంగళవారం నాడు సానుకూల నిర్ణయం తీసుకున్నారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం తయారుచేసిన నివేదికను సిఎం చంద్రబాబు ఆమోదించారు. మార్కాపురం జిల్లాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ముందుగా అనుకున్న ప్రకారం కాకుండా ఆఖరు నిమిషంలో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. నాలుగు నియోజకవర్గాలతోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు కానుంది. కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, వైపాలెం నియోజకవర్గాలతోనే కొత్తగా మార్కాపురం జిల్లా రూపాంతం చెందనుంది. పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్ష ఏడాదిన్నర తర్వాత నెరవేరబోతోంది. ఇక జిల్లాకు మధ్యలో ఉన్న దర్శి నియోజకర్గాన్ని అన్ని పార్టీల అభ్యర్థన మేరకు ప్రకాశం జిల్లాలోనే ఉంచాలని ఆఖరు నిమిషంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మంత్రి డోలావీరాంజనేయస్వామి కూడా దర్శి నియోజకవర్గ నేతల అభ్యర్థన మేరకు దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశంలోనే ఉంచాలని ఉపసంఘానికి సూచించారని తెలిసింది. ఈ మేరకు కలెక్టర్ కూడా నివేదిక పంపారు. దీంతో ఉపసంఘంలో ఉన్న మంత్రులతో సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కమిటీ చేర్పులు, మార్పులతో రూపొందించిన నివేదికకు ఆమోదం తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో విలీనం కానున్నాయి. ఆరు నియోజకవర్గాలతో ప్రకాశం జిల్లా ఉండబోతోంది. అంటే పెద్ద జిల్లాగా కూడా ఆవిర్భవించనుంది. ఇక అద్దంకి కొత్తగా రెవెన్యూ డివిజన్ కాబోతోంది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతిపాదన మేరకు మంత్రివర్గ ఉపసంఘం అద్దంకిని ఆర్డీవో కేంద్రంగా నివేదికలో పెట్టారు. దీనికి సిఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అద్దంకి రెవెన్యూ కేంద్రంగా మారితే పాలనాపరంగానూ ఎంతో సౌలభ్యంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉమ్మడి జిల్లాలో ▶ 2లో

స్మార్ట్ కిచెన్ల పేరుతో

మధ్యాహ్న భోజన సెంటర్ల కుదింపు.?

- ప్రాథమికంగా 177 కేంద్రాలు ఎత్తివేసేందుకు ప్రతిపాదనలు
- ఏజెన్సీల పేరుతో అయిన వారికి కట్టబెట్టేందుకు కసరత్తు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని నీరు గార్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. జిల్లాలో 'స్మార్ట్ కిచెన్ సెంటర్లు' పేరిట కేంద్రీకృత వంటశాలలను ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజన వంటశాలలను కుదించే చర్యకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో ప్రాథమికంగా నియోజకవర్గంలో సంతనూతలపాడు, కొండపి, దర్శి, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం ఒక్కొక్కటి చొప్పున, ఒంగోలు, మార్కాపురం నియోజకవర్గాల్లో రెండు చొప్పున మొత్తం పది స్మార్ట్ కిచెన్ సెంటర్లు ఏర్పాటుకు విద్యా శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. ఒక్కో స్మార్ట్ కిచెన్ 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు తయారు చేశారు. పది కేంద్రాలలో ఏర్పాటు చేసే 10 స్మార్ట్ కిచెన్లలో వండించి.. 18 రూట్ల ద్వారా 187 పాఠశాలలలోని 22,031 మంది విద్యార్థులకు భోజనం వడ్డించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఒంగోలులోని రెండు కేంద్రాలు మినహా మిగతా ఎనిమిది సెంటర్ల నుంచి ఒకే చోట వండి 1 నుంచి 12 కిలోమీటర్ల దూరంలోని పాఠశాలలకు పంపించేందుకు రూపకల్పన చేశారు. వీటి ఏర్పాటుతో 187 పాఠశాలల మధ్యాహ్న భోజనం పథకం కింద పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది.

ఒంగోలు - మార్కాపురం నియోజకవర్గాల్లో రెండేసి....

ఒంగోలు నియోజకవర్గ పరిధిలో ప్రాథమికంగా ఒంగోలు నగరంలోని పివిఆర్ మున్సిపల్ బాలుర పాఠశాల కేంద్రంగా రెండు కిలోమీటర్ల పరిధిలో 21 స్కూళ్ళు కవర్ అయ్యేలాగా, త్రోవగుంట జడ్పీ హైస్కూల్ కేంద్రంగా నాలుగు కిలోమీటర్ల పరిధిలో మరో 21 స్కూళ్ల కవర్ అయ్యేలాగా 3,447 మంది విద్యార్థులకు భోజనం అందించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ రెండు స్మార్ట్ కిచెన్స్ ఏర్పాటుతో 40 కిచెన్స్ మూతబడి అందులో పనిచేసే కార్మికులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. కాగా మార్కాపురం నియోజకవర్గం పరిధిలో మార్కాపురం పట్టణంలోని జడ్పీ హైస్కూల్ కేంద్రంగా రెండు రూట్లలో 1-5 కిలోమీటర్ల పరిధిలో 12 స్కూళ్ల కవర్ అయ్యేలా, పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంగా రెండు రూట్లలో 1-6 కిలోమీటర్ల పరిధిలో 15 స్కూళ్ల కవర్ అయ్యేలా 5623 మంది విద్యార్థులకు భోజనం ▶ 3లో

భూకబ్జాపై..

ఒంటరి పోరాటం.!

- నివేదిక వచ్చినా స్పందించని ఉన్నతాధికారులు
- అధికారపార్టీ నేతల ఒత్తిళ్లే కారణమా.?
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న మహిళ

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న మంగమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తమ పొలం ఆక్రమణకు గురికావటంతో ఓ మహిళ పోరాటం చేస్తోంది. అత్తమామలు, భర్తను కోల్పోయిన ఒంటరి మహిళ చేస్తున్న పోరాటానికి అధికారుల నుంచి ఎలాంటి సహకారం లభించటం లేదు. తనకు న్యాయం చేయాలని కోరుతూ మల్లె మంగమ్మ అనే మహిళ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లే సమస్య పరిష్కారం కాకపోవటానికి కారణంగా తెలుస్తోంది. కబ్జా చేసిన వారి చెర నుంచి పొలం కాపాడి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్న ఒంటరి మహిళ దీనగాథపై ప్రత్యేక కథనం..

మార్కాపురం మండలం పెద్ద నాగులవరంకి చెందిన మల్లె మంగమ్మ అత్తా మామలు మరణించటం, భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో విధివంచిత కుటుంబంగా మిగిలింది. ప్రస్తుతం ఇద్దరు కూతుళ్లతో ఒంటరి మహిళ దినసరి కూలీగా జీవనం సాగిస్తోంది పెద్దనాగులవరం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 153/3లో 20 సెంట్లు మామ మల్లె పెద్ద వెంకటయ్య పేర ఆన్‌లైన్‌లో నమోదై ఉంది. మల్లె మంగమ్మ అనుమతి లేకుండా రెవెన్యూ అధికారులు వేరొకరి పేర ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సర్వే నెంబర్ 154/1లో 1.07 1/2 సెంట్ల భూమి మంగమ్మ అత్త మల్లె సాలమ్మ పేరుతో అగ్రిమెంట్, స్వాధీన ఖారారు పత్రాలు ఉన్నాయి. అత్తమామలు ఇద్దరు చనిపోవటం, భర్త ఏడుకొండలు రోడ్డు ప్రమాదంలో చనిపోవటంతో రెండు సర్వే నెంబర్లల్లో మొత్తం ఎకరా 27 1/2 సెంట్ల భూమిని మార్కాపురం పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి రవూఫ్ బాషా ▶ 2లో

మంగమ్మ

భూకబ్జాపై ఒంటరి పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ఆక్రమించారు. రెవెన్యూ అధికారులు,, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు అమ్యామ్యాలు ఇచ్చి తన పేర పట్టాదారు పాస్ పుస్తకాలు సృష్టించారు. ఆ తరువాత ఇతరులకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారు. వీటితో పాటు ప్రభుత్వం అసైన్మెంట్ భూమి, ప్రభుత్వ వాగుపోరంబోకు భూమిని వదిలిపెట్టకుండా ఆక్రమించి.. రియల్ ఎస్టేట్ వెంచర్ వేసుకున్నాడు. ఈ విషయమై మల్లె మంగమ్మ ఫిర్యాదు చేయడంతో మార్కాపురం మండల రెవెన్యూ అధికారులలో చలనం వచ్చింది. మార్కాపురం మండల రెవెన్యూ అధికారులు విచారణ చేయగా రవూఫ్ బాషా భూ ఆక్రమణలకు పాల్పడినట్లు గుర్తించారు. తూతూ మంత్రంగా వెంచర్ గోడలు పడగొట్టి నోటీసు బోర్డు పెట్టారు ఇంతవరకు భూమి 1.27 1/2 ఎకరాలను బాధితురాలికి అప్పగించలేదు. మార్కాపురం తహశీల్దార్ రెవెన్యూ కోర్టులో ఇరువాదనలు విని అంతిమంగా ఆక్రమణలకు గురైన భూమి మల్లె మంగమ్మ భూమిగానే పేర్కొంటూ భూకబ్జాకు పాల్పడిన రవూఫ్ బాషాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయానికి నివేదిక అందజేశారు. సబ్ కలెక్టర్ తన పరిధిలో విచారణ పూర్తయ్యాక భూకబ్జారుడైన రవూఫ్ బాషాపై ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేయాలని సిఫార్సు చేసిన నివేదిక అక్టోబర్ నెల ఒకటో తేదీన సంయుక్త కలెక్టర్ కార్యాలయానికి చేరింది.

అధికార పార్టీ నేతల ఒత్తిళ్లే కారణమా.?

మల్లె మంగమ్మకు చెందిన భూమిని తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సబ్ కలెక్టర్ భూకబ్జాదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సంయుక్త కలెక్టర్‌కు నివేదిక పంపారు. అయినా నేటికీ స్పందించకపోవటం వెనుక మార్కాపురం అధికార పార్టీ నేతల ఒత్తిళ్లే కారణంగా తెలుస్తోంది. మల్లె మంగమ్మ భూకబ్జాపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ పి.రాజాబాబును కలసి న్యాయం చేయాలని వేడుకున్నారు. స్పందించిన కలెక్టర్ ఈ విషయమై చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

న్యాయం చేసి ఆదుకోండి

మల్లె మంగమ్మ, బాధితురాలు

భూ ఆక్రమణదారుని పేర ఉన్న రెండు సర్వేనెంబర్ల పరిధిలో 1.27 1/2 ఎకరాల భూమిపై ఉన్న రవూఫ్ పేరును తొలగించాలి. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తన పేర భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలి. భూకబ్జాదారుడు రవూఫ్ బాషాపై ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయాలి.

మార్కాపురం జిల్లాకు గ్రీన్‌సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నప్పుడు ఒంగోలు డివిజన్ పరిధిలో ఉంది. ఇప్పుడు చీరాల డివిజన్‌లో ఉంది. అక్కడకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటైతే రెవెన్యూ పరంగా ప్రజలకు పాలనా సౌలభ్యంతో పాటు ఎక్కువ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అద్దంకి నుంచి బాపట్లకు వెళ్లాలన్నా దూరం కావడంతో పాటు రవాణా సౌకర్యం సక్రమంగా లేదు. ఇదే ఆ నియోజకవర్గానికి పెద్ద సమస్యగా మారింది. ఈ బాధలు ఇక నుంచీ తీరనున్నాయి. ఇక ప్రకాశంలోకి కలిసేందుకు ఎప్పుడెప్పుడా.? అని ఎదురుచూస్తున్న కందుకూరు నియోజకవర్గ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజల ఆకాంక్ష కూడా నెరవేరినట్లే.. ఆ నియోజకవర్గంలో ఈ నిర్ణయంపై పార్టీలు, ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. నెల్లూరు నుంచి బయటకు రానున్నారు. ఈ నిర్ణయాలన్నిటికీ సిఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపాక గెజిట్ వెలువడనుంది. డిసెంబరులో ఈ ప్రక్రియ పూర్తికానుంది.

బేస్ బాల్ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో అండర్-14 -17 బాల బాలికల జిల్లా బేస్ బాల్ జట్ల ఎంపికలు మంగళవారం జరిగాయి. ఈ ఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారుల మధ్య పోటీలు నిర్వహించి క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు డి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో వివిధ జిల్లాలలో జరగబోయే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికలకు ముఖ్య అతిథిగా సంతనూతల పాడు తహశీల్దార్ ఎస్ లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు హనుమాచారి అధ్యక్షత వహించారు. డైట్ ప్రిన్సిపాల్ సామ సుబ్బా రావు, ఎంఈఓ డీ వెంకారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది

మార్కాపురం పట్టణానికి చెందిన టి.ఎల్.హిమబిందు, భర్త: కుమార్‌నకు చెందిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పదిరోజులు క్రితం పోయినది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం: 2409/2024. జిరాక్స్ తీయించుకునేందుకు ఎపి 27ఎక 4473 నెంబరు గల మోటార్ సైకిల్‌పై వస్తుండగా మార్కాపురం పట్టణంలోని ఆర్‌టిసిబస్టాండు ప్రాంతంలో పోయినవి. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు..

ఇట్లు

టి.ఎల్.హిమబిందు, మార్కాపురం.

సెల్: 9441533209.

పాస్ పోర్ట్ పోయినది.

ప్రకాశం జిల్లా, మర్రిపూడి మండలం, రేగులగడ్డ గ్రామానికి చెందిన అంబటి అజయ్ శ్రీకర్ రెడ్డి తండ్రి అంబటి జయరామిరెడ్డి కు సంబంధించిన పాస్ పోర్ట్ రిజిస్టర్ నెంబర్: V9879894, ఇతర సర్టిఫికెట్లు 2025 నవంబర్, 21వ తేదీన శుక్రవారం రేగుల గడ్డ నుండి మర్రిపూడి కి ఆటోలో నెట్ పాయింట్ దగ్గరకు వెళ్లి చూసుకోగా సర్టిఫికెట్ల కవరు జారిపోయినది. ఒరిజినల్ పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికినట్లయితే, ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరని కోరుచున్నాను. పోయిన సర్టిఫికెట్ల సమాచారం తెలిపినవారికి తగిన ప్రోత్సాహక నగదు అంద జేయబడును..

వివరాల కోసం.

7799097387,9505570529.

సర్టిఫికెట్ పోయినది

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణానికి చెందిన షేక్ హీనా జాస్మిన్ భాను తండ్రి అన్వర్‌బాషా అను నేను పదో తరగతి ఒరిజినల్ మార్కులిస్టు రోల్ నెంబర్ 2008420166 గల మార్కులిస్టు జిరాక్స్ తీయించుకునేందుకు తేది 20-11-2025వ తేదిన మోటారు సైకిల్‌పై వెళుతుండగా కవర్ జారికింద పడిపోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు

షేక్ హీనా జాస్మిన్ భాను

తండ్రి అన్వర్‌బాషా

యర్రగొండపాలెం పట్టణం

ప్రకాశం జిల్లా

సెల్ నెంబర్ : 9963337482

పబ్లిక్ నోటీసు

నేను అడ్వోకేట్ షేక్ చంద్ బాషా (Enrl. No. A.P. 104/2020), స్వస్థలం గిద్దలూరు, ప్రస్తుత చిరునామా: హౌస్ నెం. 9/219, పొన్నపురం కాలనీ, నంద్యాల - 518502. తేదీ 18-11-2025 న నంద్యాల నుండి గిద్దలూరుకు **APSRTC AP39 UK 4699** లో ప్రయాణించేటప్పుడు పై ర్యాక్‌లో పెట్టిన కవర్‌ను తీసుకోవడం మరిచిపోయాను. ఆ కవర్‌లో ఉన్న రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ **:1045/1987**, తేది **31-07-1987**, నా తండ్రి షేక్ ఇబ్రాహీం పేరిట SRO గిద్దలూరులో నమోదైన పత్రం తప్పిపోయినది. ఈ ముఖ్యమైన పత్రం కోల్పోయినందున, దీనికి సంబంధించి పత్రికలో ప్రజా ప్రకటన చేస్తున్నాను. ఎవరికైనా దొరికినచో దయచేసి మా ఫోన్ నెంబర్ కి గాని మరియు అడ్రస్ కానీ సంప్రదించగలరు.

షేక్ చంద్ బాషా, ఎం. ఏ, ఎల్. ఎల్. బి బీ, న్యాయవాది,
ఇంటి నెంబర్ . 9/219, పొన్నాపురం కాలనీ నంద్యాల
మొబైల్ నెంబర్ : 9441235977

SUR NAME CHANGE

I **RAYIPUDI BENJIMAN** (Old Surname), S/O **Rayipudi Venkateswarlu**, Resident of 10-234, **Chintayapalem Village, Karla palem Mandal, Bapatla District, 522111, Andhra Pradesh** Have Changed My SurName as **RAYAPUDI BENJIMAN** (New Surname)S/o **Rayapudi Venkateswarlu.**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A 172/2024 , I.A 173/2024 , I.A 174/2024 IN O.S 269/2019

తాతిరెడ్డి లక్ష్మీ దేవి ..పిటిషనర్ / వాది

వర్సస్

అనెకళ్ల అనసూయ వగైరాలు

గోపవరపు చెన్నారెడ్డి 3వ ప్రతివాది చనిపోతే

ఆయన వారసులు ..రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To

రెస్పాండెంట్స్/ ప్రతివాదుల చిరునామా

R4) గోపవరపు రంగమ్మ తండ్రి లేట్ చెన్నారెడ్డి, వయస్సు 48 సం.లు, హిందూ, వ్యవసాయం, హౌస్ నెం 2-51, రాచర్ల గ్రామం మరియు మండలం.

R5) గోపవరపు రంగారెడ్డి తండ్రి లేట్ చెన్నారెడ్డి, వయస్సు 48 సం.లు, హిందూ, వ్యవసాయం, హౌస్ నెం 2-51, రాచర్ల గ్రామం మరియు మండలం.

R6)గోపవరపు రంగస్వామి రెడ్డి తండ్రి లేట్ చెన్నారెడ్డి, వయస్సు 38 సం.లు, హిందూ, వ్యవసాయం, హౌస్ నెం 2-51, రాచర్ల గ్రామం మరియు మండలం.

R7)మాసాని లక్ష్మీ రంగమ్మ భర్త రామి రెడ్డి, వయస్సు 46 సం.లు, హిందూ, గృహిణి, హౌస్ నెం 1-21,ఆరవీటికోట గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

R8)పిడతల రంగ కుమారి భర్త శ్రీనివాస రెడ్డి, వయస్సు 44 సం.లు, హిందూ, గృహిణి, హౌస్ నెం 1-21, ఆరవీటికోట గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

R9)బైరెడ్డి రాజ కుమారి భర్త భూపాల్ రెడ్డి, వయస్సు 42 సం.లు, హిందూ, గృహిణి, హౌస్ నెం 2-23-2, పొదలకొండపల్లి గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

R10)ముత్తుముల సావిత్రి భర్త రామిరెడ్డి, వయస్సు 40 సం.లు, హిందూ, గృహిణి, హౌస్ నెం 4-1, కాలువపల్లి గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్/దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్/దావా దాఖలు చేసినందున, సదరు పిటిషన్/దావా లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 28-11-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీపరోక్షమందు విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,

శ్రీ యం.రంగారెడ్డి,

అడ్వకేట్స్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A 1146/2023, I.A 1147/2023, I.A 1148/2023 IN O.S 147/2019

బొయిల్ల వెంకట లక్ష్మమ్మ వగైరాలు ..పిటిషనర్స్ / వాదులు

వర్సస్

బొయిల్ల యర్రారెడ్డి చనిపోతే ఆయన వారసులు

బొయిల్ల లక్ష్మమ్మ వగైరాలు ....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To

రెస్పాండెంట్స్/ ప్రతివాదుల చిరునామా

R2)బొయిల్ల లక్ష్మమ్మ భర్త లేట్ యర్రారెడ్డి, వయస్సు 63 సం.లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం 5-18, సురావారిపల్లి గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

R3)బొయిల్ల భాస్కర్ రెడ్డి భర్త లేట్ యర్రారెడ్డి, వయస్సు 50 సం.లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం 5-18, సురావారిపల్లి గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

R4)బొయిల్ల వెంకట లక్ష్మమ్మ భర్త లేట్ బాదర్ రెడ్డి, వయస్సు 40 సం.లు, హిందూ, డోర్ నెం 5-18, సురావారిపల్లి గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

R6)ఆలమూరి కావేరి భర్త మాధవరెడ్డి, వయస్సు 25 సం.లు, డోర్ నెం 1-2, బొడ్డువాని పల్లి గ్రామం, బాదినేనిపల్లి పోస్టు, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

R7)బొయిల్ల నాగేశ్వరి తండ్రి బాదర్ రెడ్డి, వయస్సు 19 సం.లు, హిందూ, విద్యార్థిని, డోర్ నెం 5-18, సురావారిపల్లి గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

R8)బొయిల్ల హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బాదర్ రెడ్డి, వయస్సు 19 సం.లు, హిందూ, విద్యార్థి, డోర్ నెం 5-18, సురావారిపల్లి గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

R9)పాలుగుళ్ల నాగమ్మ భర్త బాదర్ రెడ్డి, వయస్సు 45 సం.లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం 5-18, సురావారిపల్లి గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్/దావాలో పిటిషనర్/ వాదులు మీ నుండిపరిహారం రాగోరి పైనెంబరు పిటిషన్/దావా దాఖలు చేసినందున, సదరు పిటిషన్/దావా లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 28-11-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీపరోక్షమందు విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,

శ్రీ యం.రంగారెడ్డి,

అడ్వకేట్స్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

దావా సమన్లు

మహారాజా శ్రీ సివిల్ జడ్జి వారి కోర్టు

(సీనియర్ డివిజన్) కందుకూరు

O.S.No.24/2024

బిట్వీన్

మన్నం చైతన్య చౌదరి ... వాది

వర్సెస్

1.అల్లు శ్రీనివాసులు

2.ధనెంకుల కోటయ్య .... ప్రతివాదులు

To

2వ ప్రతివాది :

ధనెంకుల కోటయ్య తండ్రి కోటేశ్వరరావు

వయస్సు 55, హిందువు

నివాసం : డోర్ నెం.6-695/1,

న్యూ అయ్యప్ప నగర్

పామూరు గ్రామం, మండలం,ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో 2వ ప్రతివాది అయినా మీకు కోర్టు ద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు కోర్టు సమన్లు నిమిత్తం కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దావా యొక్క తదుపరి వాయిదా తేదీ: 02-12-2025 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 02-12-2025

ఇట్లు

బత్తుల మురళీకృష్ణ

వలేటి వెంకటేశ్వర్లు

వాది తరపు న్యాయవాదులు

కనిగిరి & కందుకూరు

సెల్:9505550557

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 176/2023

Between

గుర్రాల సుబ్బాయమ్మ .... వాది

V/s

పాశం ఏడుకొండలు (Died) LRS

పాశం ధనలక్ష్మి ఎలియాస్ అనంతలక్ష్మి వగైరాలు

... ప్రతివాదులు

1,పాశం ధనలక్ష్మి ఎలియాస్ అనంతలక్ష్మి W/o లేటు ఏడుకొండలు (1వ ప్రతివాది)

2. పాశం వీరబ్రహ్మం S/o లేటు ఏడుకొండలు (2వ ప్రతివాది)

3. తిరుమలశెట్టి శ్రీలక్ష్మి W/o కృష్ణారావు (3వ ప్రతివాది)

1 to 3 ప్రతివాదులు R/o కోటపాడు గ్రామం, జె.పంగులూరు మండలం, బాపట్ల జిల్లా, అద్దంకి (D.M.C)

పై నంబరు దావాను వాది దావా పరిహారమును పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1 to 3 ప్రతి వాదులైన మీకు ఇందును గూర్చి కోర్టుద్వారా మీకుఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు జారీచేయవలసినదిగా శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల17-12-2025 వ తేది ఉదయం 10.30 ని:లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి ఇట్లు

తేది : 24-11-2025 పంచాగ్నుల రమేష్

వాది తరుపు అడ్వకేట్

అద్దంకి, బాపట్ల జిల్లా

సెల్ నెంబరు : 99487 88290

ముగిసిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు

- బాలురు విభాగంలో వైఎస్ఆర్ కడప జట్టు
- బాలికల విభాగంలో శ్రీకాకుళం జట్టు విజయం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ బాల, బాలికల పోటీలు మంగళవారంతో ముగిశాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి బాల, బాలికలు ఈ పోటీలకు హాజరయ్యారు. మూడు రోజుల పాటు హోరాహోరా జరిగిన పోటీలో.బాలురు విభాగంలో వైఎస్ఆర్ కడప జిల్లా విజయం సాధించింది. చిత్తూరు జిల్లా జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మూడో స్థానంలో విశాఖపట్నం జిల్లా నిలిచింది. బాలికల విభాగంలో మొదటి స్థానాన్ని శ్రీకాకుళం జిల్లా కైవసం చేసకుంది. రెండో స్థానంలో గుంటూరు జిల్లా జట్లు, మూడో స్థానంలో కష్ణా జిల్లా జట్లు నిలిచారు. విజేతలకు మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మెడల్స్ అందజేశారు. డిఐఇఒ కె.ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపల్ ఎం.సౌజన్య, ఫిజికల్ డైరెక్టర్ కె.శంకర్రావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకుడు చిగురుపాటి శేషగిరిరావు, ఎస్‌కె.పటేల్, దేవి సీ ఫుడ్స్ మేనేజర్ మూర్తి క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.

బాలికల విభాగంలో విజయం సాధించిన శ్రీకాకుళం జట్టు

బాలుర విభాగంలో విజయం సాధించిన వైఎస్ఆర్ కడప జిల్లా జట్టు

దానిమ్మ తోటలు పరిశీలన

ప్రజాశక్తి -హనుమంతునిపాడు : మండల పరిధిలోని గాయం వారి పల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన దానిమ్మ తోటను ఉద్యానవన శాఖ అధికారి విష్ణు ప్రియ మంగళవారం పరిశీలించారు. తోటలో కలుపు నివారణఖు యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. తామర పురుగు రసం పీల్చడం వల్ల దానిమ్మ కాయల మీద గార లాంటి గరుకు మచ్చలు కనిపిస్తున్నట్లు తెలిపారు. వాటి నివారణ కోసం మొగ్గ దశలోనే డైమిథోఏట్ లేదా ఫిప్రోనిల్ లీటర్ నీటిలో రెండు మిల్లిలీటర్లు కలిపి పిచికారీ చేయాలన్నారు.

మధ్యాహ్న భోజన సెంటర్ల కుదింపు.?

(మొదటిపేజీ తరువాయి)

అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కేంద్రాల ఏర్పాటు వల్ల 27 కిచెన్స్ మూతపడతాయి. వాటిలో పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారు.

6 నియోజకవర్గాల్లో....

జిల్లాలో ఒక్కో కేంద్రంలో ఏర్పాటు చేసే ఆరు స్మార్ట్ కిచెన్స్ 118 స్కూళ్లలోని 13,231 మందికి భోజనం అందించే విధంగా ప్రతిపాదనలు పంపారు. ఈ స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు వల్ల 118 కిచెన్స్ లో పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారు. కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి రెండు రూట్ల ద్వారా 2 కిలోమీటర్ల పరిధిలో 18 స్కూళ్ళలో 2187 మందికి, గిద్దలూరు జడ్పీ హైస్కూల్ నుంచి రెండు రూట్లలో రెండు కిలోమీటర్ల పరిధిలో 23 స్కూళ్ల 3476 మందికి, యర్రగొండ పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి రెండు రూట్లలో 5 కిలోమీటర్ల పరిధిలో 17 స్కూళ్ళలో 2704 మందికి, దర్శి మండలం రాజంపల్లి జడ్పీ హైస్కూల్ నుంచి రెండు రూట్లలో 7 కిలోమీటర్ల పరిధిలో 20 స్కూళ్లలో 1757 మందికి, సంతనూతలపాడు జడ్పీ హైస్కూల్ నుంచి రెండు రూట్ల ద్వారా 8 కిలోమీటర్ల పరిధిలో 23 స్కూళ్ళలో 1797 మందికి, కొండ పి మండలం కె ఉప్పలపాడు జడ్పీ హై స్కూల్ నుంచి రెండు రూట్ల ద్వారా 12 కిలోమీటర్ల పరిధిలో 17 స్కూళ్లలో 1310 మందికి భోజ నం అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

గత అనుభవం ఏం చెబుతుంది.?

గతంలో ఏక్తాశక్తి అనే ప్రైవేట్ సంస్థకు పథకాన్ని అప్పగించగా అనర్హాలు చోటుచేసుకున్నాయి. నాసిరకమైన (చిమిడి పోయిన) భోజనం, కల్తీ నూనె, నాణ్యత లేని ఆహార దినుసులు వాడడం వల్ల విద్యార్థులు భుజించినందున కుక్కలు, పందులకు వేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

పాఠశాలల్లోనే వండి వడ్డించాలి....

- పి కల్పన, జిల్లా కార్యదర్శి,

ఏపీ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్

స్మార్ట్ కిచెన్ ఏర్పాటు వల్ల ఎక్కడో వండి పాఠశాలకు చేర్చడం వల్ల జాప్యం జరిగి.. చిన్న పిల్లలు చల్లారిన ఆహారం భుజించవలసి వస్తోంది. కనుక పాఠశాలలల్లోనే వండి వడ్డించాలి. పథకాన్ని ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం వల్ల ఇప్పటిదాకా ఈ పథకంపై ఆధారపడి జీవిస్తున్న పేద మహిళలు ఉపాధి కోల్పోతారు. కిచెన్‌షెడ్లు లేని పాఠశాలలో వెంటనే కిచెన్లు నిర్మించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్క విద్యార్థికి రూ.20 చొప్పున బడ్జెట్ కేటాయించాలి, పథక కార్మికులకు కనీస వేతనం రూ.10 వేలు చెల్లించాలి

చెత్త సమస్య తీరేనా..?

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రభుత్వాలు మారిన పలు గ్రామాల్లో డంపింగ్ యార్డు సమస్య వేధిస్తోంది. మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలు ఇందుకు నిదర్శనం. హోటల్ యజమానులు వ్యర్థాలు తీసుకొచ్చి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో పడవేస్తున్నారు. ఫలితంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జిల్లా అధికారి మర్లపాడు గ్రామంలో పర్యటించారు. ఉన్నత పాఠశాల సమీపంలో రోడ్డు పక్కనే చెత్త వేయడాన్ని గమనించారు. అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. రహదారి, స్కూల్ పరిసరాలను శుభ్రం చేయించారు. అయినప్పటికీ మళ్లీ హోటల్ యజమానులు చెత్త తీసుకొచ్చి రోడ్డు పక్కన పాఠశాల సమీపంలోనే పడవేస్తున్నారు. చెత్తకారణంగా దోమల వృద్ధి చెందడంతో విద్యార్థులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేరుకు పోయిన చెత్తా చెదారం

ఇంటింటికీ వెళ్లి మ్యాపింగ్ చేయాలి : ఇఆర్ఒ

ప్రజాశక్తి-దర్శి

బిఎల్ఒలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ మ్యాపింగ్ చేయాలని దర్శి ఇఆర్ఒ ఎస్.జాన్సన్ తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002లో ఓటు హక్కు కలిగిన వారికి సంతానం 2025లో విచారించి ప్రోజిని మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. తహశీల్దారు శ్రావణ కుమార్ మాట్లాడుతూ బిఎల్ఒలు జాగ్రత్త వ్యవహరించి ఎలాంటి తప్పులు జరగకుండా ప్రోజిని మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ముండ్లమూరు, తాళ్ళూరు, దొనకొండ, కురిచేడు తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు టి.దేవప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇఆర్ఒ

అధ్వానంగా రహదారి.. రాకపోకలకు అవస్థలు

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామ ప్రధాన రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సుమారు 15 సంవత్సరాల క్రితం ఈ రహదారిని నిర్మించారు. అప్పటి నుంచి ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో రహదారి గుంతలు ఏర్పాడ్డాయి. దీనికి తోడు బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడు నిర్మాణంలో భాగంగా భారీ వాహనాలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్నారు. దీంతోఈ రహదారి పూర్తిగా ధ్వంసమైంది. కొద్దిపాటి వర్షం కురిసిన రహదారి బురదమంగా మారుతోంది. బురదలో వాహనాలు ఎక్కడ జారి పడతామేమోనని వాహనచోదకులు ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు, ద్విచక్ర వాహనచోదకులు కోరుతున్నారు.

అధ్వానంగా తయారైన రహదారి

మాల్‌పోల్ నిర్వహిస్తున్న విద్యార్థులు

జడ్పి హైస్కూల్‌లో మాక్ పోల్

ప్రజాశక్తి -పిసిపల్లి

పిపిపల్లి జడ్పి హైస్కూల్‌లో మంగళవారం మాక్‌పోల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.సుబ్బరామయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు ఎన్నికలే గట్టి పునాదులని తెలిపారు. బుధవారం 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఎన్నికల ప్రాధాన్యత, ఓటు వినియోగంపై సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.మధుబాబు , జి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో మాక్‌పోలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళి, భారతదేశంలో ఎన్నికల చరిత్ర, ఎన్నికల విధానం, ఓటింగ్ సరళి, ఓటు ద్వారా సమాజంలో పాలన, ఎన్నికల అనంతరం లెక్కింపు, గెలిచిన అభ్యర్థులు పాటించాల్సిన విధానాలు తదితర విషయాలను ప్రత్యక్షంగా వివరించారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి ముఖ్యమంత్రులను ఎన్నుకునే విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతయ్య, షేక్ ఖలీల్, ప్రసాద్, ప్రసాద్, శ్యాంప్రసాద్, రుక్మిణి, కొండారెడ్డి, నాగార్జున రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న ప్రిన్సిపల్

నాసా కిట్లు బహూకరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కు చెందిన 12మంది విద్యార్థులు నాసా ప్రాజెక్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మెటీరియల్ పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన ఫిజిక్స్ లెక్చరర్ కె.కిషోర్ చేతుల మీదుగా విద్యార్థులకు నాసా టీ షర్ట్స్, బుక్స్, పెన్ కిట్స్ అందజేశారు. నాసా ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థులకు స్కూల్ ప్రిన్సిపల్ బి.లక్ష్మణ్‌సూర్యారావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆర్. శ్రీనివాసరావు, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు అన్వర్, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆధార్ నమోదు క్యాంపు

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

మండల పరిధిలోని ఆర్కేపల్లి సచివాలయంలో బుధవారం ప్రత్యేక ఆధార్ నమోదు క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ప్రతాపరెడ్డి తెలిపారు. సచివాలయ పరిధిలో ఆధార్ నమోదు చేసుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్కెపల్లి సచివాలయ పరిధిలోని గ్రామాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అనేకమంది ఆధార్ అప్ గ్రేడ్ చేసుకోవాల్సి ఉందన్నారు. వారు వెంటనే అప్ గ్రేడ్ చేయించుకోవాలన్నారు. లేదంటే ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందే అవకాశాన్ని కోల్పోతారని తెలిపారు. ఆధార్ నమోదు శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భట్టిప్రోలు సర్పంచ్ చెక్ పవర్ రద్దు

నిధులు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించిన అధికారులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై జరిగిన విచారణలో సర్పంచి ధారా రవికిరణ్మయి రూ.60 లక్షల అక్రమ చెల్లింపులు, ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు రుజువైనందున సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు బాపట్ల జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకర్ రావు నుంచి ఉత్తర్వులు అందాయి. పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, భట్టిప్రోలు వారికి డ్రాయింగ్ పవర్ అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. భట్టిప్రోలు గ్రామపంచాయతీ ఏడాదికి ఒక కోటి 70 లక్షల ఆదాయం కలిగిన అతిపెద్ద పంచాయతీ. ఈ పంచాయతీలో గత వైసిపి ప్రభుత్వ పరిపాలనలో పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారుల పరిపాలనలో రూ.1 కోటి 82 లక్షల 91 వేల,861లు, మరియు తరువాత ఎన్నికైన సర్పంచ్ దారా రవి కిరణ్మయి పదవీకాలంలో రూ.60 లక్షల 9వేల 386లు అక్రమ చెల్లింపులు, ప్రజాధనం దుర్వినియోగం చేసినట్టు అధికారుల విచారణలో నిర్ధారణ అయింది. ఈ మేరకు సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేసినట్లు, దుర్వినియోగమైన ప్రజాధనం తిరిగి రాబట్టుటకు చర్యలు తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ చెక్ పవర్ రద్దుకు సంబంధించిన ఉత్తర్వులు కాపీలను భట్టిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ద్వారా మంగళవారం భట్టిప్రోలు సర్పంచ్‌కి అందజేసినట్లు మండల డిప్యూటీ అభివృద్ధి అధికారి విజయబాబు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో భట్టిప్రోలు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా అనేక సందర్భాలలో సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఆయన చేసిన విజ్ఞాపనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుని సంబంధిత అధికారుల ద్వారా ప్రత్యేక విచారణ బృందాలను ఏర్పాటు చేసి విచారణ జరిపించింది.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-వేమూరు

వేమూరు మండలం, కుచెల్లపాడు గ్రామానికి చెందిన తాడికొండ వీరరాఘవయ్య, అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన కావూరి సతీష్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం బిల్లులను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. సీఎం సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూపంలో వీరరాఘవయ్యకి రూ.3 లక్షలు, ప్యాపర్రు గ్రామానికి చెందిన కావూరి సతీష్‌కి రూ.2 లక్షలు మంజూరు కాగా వీటిని మంగళవారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు.

ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-వేమూరు

చుండూరు మండలంలోని యడ్లపల్లిలో ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ, రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అర్హులైన రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయబడిందన్నారు.

సమస్యల పరిష్కారానికే 'రైతన్నా.. మీకోసం'

ప్రజాశక్తి-నిజాంపట్నం

ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించుటకు చేపట్టిన కార్యక్రమం రైతన్న మీకోసం మంగళవారం మండలంలోని భావాజీపాలెంలో ఎంపీడీవో నారా నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకునేందుకే ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు. సర్పంచ్ నజీర్ అహ్మద్, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు గాలి వాసు, షేక్ మీరా పాల్గొన్నారు.

గురుకులాల అభివృద్ధికి కృషి

ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

నరసాయపాలెం గురుకుల పాఠశాలలో నూతన తరగతి గదులు ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గురుకులాల అభివృద్ధికి కృషి చేస్తున్నాయని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం బాపట్ల మండలం నరసాయపాలెంలో రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నూతన భవనం తరగతి గదులను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో కలిసి ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనం ఉన్నత విద్యకు మరింత ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. శాసనసభ్యులు నరేంద్ర వర్మ మాట్లాడుతూ నిరుపేద బాలికల విద్యాభివృద్ధికి గురుకులాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ప్రధానంగా గురుకులాల్లో మౌలిక వసతులు, ఆహారం, వసతి, నాణ్యమైన బోధనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు. గురుకులాల్లో విద్యనభ్యసించిన ఎందరో ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలతోపాటు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన గురుకులాన్నీ మరింత అభివృద్ధి దిశగా కృషి చేస్తానని నరేంద్ర వర్మ నరేంద్ర వర్మ ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి సంధ్యారాణి, గురుకుల విద్యాలయాలు అదనపు కార్యదర్శి రాజగోపాల్, ఆర్.డి.ఓ. గ్లోరియా, సాంఘిక సంక్షేమ సాధికారత జిల్లా అధికారి రాజ్ దెబోరా, తాహసిల్దార్ షేక్ సలీమాతో, ఎంపీడీవో బాబురావు, గురుకులం ప్రిన్సిపల్ వినీత, నియోజక వర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, పార్టీ నాయకులు నిజాం, కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

మహిళలపై హింసను అరికట్టాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ చట్టాలు, సేవలు, సహాయ వేదికలను ప్రజలకు మరింత సేవ చేసే దిశగా కలసికట్టుగా పనిచేయాలని డోమెస్టిక్ వైలెన్స్ లీగల్ కౌన్సిలర్, మహిళ సంఘం (ఐద్వా) రాష్ట్ర నాయకురాలు పద్మ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా-ఎస్ఎఫ్ఐ అవగాహన సదస్సును కేఎస్‌కే మహిళా కళాశాలలో మంగళవారం నిర్వహించారు. లింగ వివక్ష, గృహ హింస, దాడులు, వేధింపులు, ట్రాఫికింగ్ వంటి హింసాత్మక ఘటనలను అరికట్టేందుకు సమాజం మొత్తం బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా కార్యదర్శి సుభాషిని అధ్యక్షత వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సునీత, ఐద్వా జిల్లా నాయకురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

చీరాల : మహిళలందరికీ జెండర్ వివక్షతపై అవగాహన అవసరమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో నయి చేతన్ 4.0 మార్పు కోసం ముందడుగు కార్యక్రమంలో భాగంగా జెండర్ వివక్షత వ్యతిరేక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్మన్ కౌత రపు జనార్దన్‌రావు ఆవిష్కరించారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 23 వరకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళలకు జెండర్ వివక్షతపై అవగాహన కల్పించేలా ప్రచారం జరపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చట్టసభలో మహిళా రిజర్వేషన్ అమలు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో స్త్రీల విజయాలు సమాజ అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ ప్రతినిధి జి.స్నేహ, చీరాల మండలం ఏపీఎం కడెం మధుసూదన్ రావు, వేటపాలెం ఏపీఎం కె.అంజిబాబు, సిసి బుజ్జి, కవిత, వేణు, వివిధ వీవోఏలు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్వా రాష్ట్ర నాయకురాలు పద్మ

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-బాపట్ల

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వయోవృద్ధుల విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ చైర్మన్ గడిపూటి నారాయణ స్వామి అన్నారు. మంగళవారం పట్టణంలో ఎన్జీవో హోంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భావపురి దివ్యాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు గోగన ఆదిశేషు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విభిన్న సభకు నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని నారాయణ స్వామి హామీ ఇచ్చారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ సువార్త మాట్లాడుతూ దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు విడుదల, ఉపకరణాలు అందజేసే అంశాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. భావపురి దివ్యాంగుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగులకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు.. కార్యక్రమంలో పిట్ల శ్రీనివాస రెడ్డి, కొకి రాజశేఖర్ రెడ్డి, కంది వెంకటరెడ్డి, గొట్టిపాటి లక్ష్మణ్, కొల్లు మాధవి వేటపాలెం కాలేషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గడిపూటి నారాయణస్వామి

ముగిసిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలు

ప్రజాశక్తి-పంగులూరు

గత మూడు రోజులుగా మండలంలోని చందలూరు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు మంగళవారంతో ముగిశాయి. అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాలలో బాల బాలికలకు ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు రాష్ట్రం లోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 450 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ బహుమతులు అందజేశారు.

విజేతలు వీరే..

అండర్-19 ఆర్టిస్టిక్ యోగా ఫైర్ బాలికల విభాగంలో విశాఖపట్నంకి చెందిన పి.రమాసాహితి, పి .లక్ష్మీ సాహిత్యలు మొదటి స్థానం సాధించారు. ప్రకాశం జిల్లాకు చెందిన వై.ముకుంద శరణ్య, వై. తమీరున్‌లు రెండో స్థానం, ఈస్ట్ గోదావరి చెందిన ఎన్.శరణ్య, ఎం.హిమశ్రీలు మూడో బహుమతి సాధించారు. అండర్-19 ఆర్కిస్టిక్ యోగా సింగిల్ బాలికల విభాగంలో విశాఖపట్నంకి చెందిన ధన లక్ష్మి మొదటి స్థానం, చిత్తూరుకు చెందిన దీపిక రెండవ స్థానం, విజయనగరంకు చెందిన శ్రావణి మూడవ స్థానాలు సాధించారు. అండర్-19 రిథమిక యోగా ఫైర్ బాలికల విభాగంలో విశాఖపట్నంకు చెందిన కే.హారిక, బి.సంధ్య మొదటి స్థానం సాధించగా, ఈస్ట్ గోదావరికి చెందిన పిడి తనుశ్రీ, జిఆర్ సౌజన్య రెండవ స్థానం, వెస్ట్ గోదావరికి చెందిన ఎస్ఎల్ .ప్రసన్న, ఎల్.మనూజలు మూడవ స్థానాన్ని గెలుచుకున్నారు. అండర్-19 ట్రెడిషనల్ యోగా బాలుర విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన ఏ.మనోహర్ మొదటి స్థానం, చిత్తూరు జిల్లాకు చెందిన లలిత్ కుమార్ రెండవ స్థానం, అనంతపురం జిల్లాకు చెందిన ఎం.అశోక్ కుమార్ తృతీయ స్థానం సాధించారు. అండర్-19 రిదమిక్ యోగా ఫైర్ బాలుర విభాగంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన టి.సంపత్ కుమార్, ఎస్.సూర్య హర్ష కుమార్ మొదటి స్థానం సాధించగా, అనంతపురం జిల్లాకు చెందిన వి.రామ్ చరణ్, పి.తరుణ్ కుమార్‌లు ద్వితీయ స్థానం, కర్నూలు జిల్లాకు చెందిన పి.చరణ్, షేక్ సాహెల్‌లు తృతీయ స్థానాన్ని పొందారు. అండర్-19 ఆర్టిస్టిక్ యోగా ఫైర్ బాలుర విభాగంలో విశాఖపట్నంకి చెందిన కార్తీక్, వి.శివానంద్‌లు మొదటి స్థానాన్ని సాధించగా, అనంతపురం జిల్లాకు చెందిన గౌతమ్ గౌడ్, రఘులు రెండో స్థానాన్ని సాధించారు. మూడో స్థానాన్ని కర్నూలు జిల్లాకు చెందిన ఎం.రెడ్డి, నాయక్ సాధించారు.

యోగా పోటీలో విజేతలతో నిర్వాహకులు

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్

డప్పు కళకు జాతీయ గుర్తింపు ఇవ్వాలి

ప్రకాశం జిల్లా డప్పు కళాకారుల మహాసభలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

డప్పు కళకు జాతీయ గుర్తింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం (ఎపిడికెఎస్) డిమాండ్ చేసింది. ప్రకాశం జిల్లా డప్పు కళాకారుల సంఘం రెండో మహాసభలు ఒంగోలులో ఎల్ బిజి భవన్‌లో డప్పుల మోతతో ఘనంగా ప్రారంభమయ్యాయి. సూరి అధ్యక్షతన జరిగిన మహాసభకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డప్పు కళను ప్రభుత్వం ఇప్పటికీ గుర్తించకపోవడం దళిత కళాకారులపై వివక్షకు నిదర్శనమని క్రాంతికుమార్ మండిపడ్డారు. ఇతర కళాకారులకు రూ.7 వేల పెన్షన్ ఇస్తూ డప్పు కళాకారులకు కేవలం రూ.4 వేలు ఇవ్వడం అన్యాయమని ధ్వజమెత్తారు. కళాకారుల వయోపరిమితిని 45కు తగ్గించి పెన్షన్ రూ.7 వేలుగా పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె.అర్జున్‌నాయక్ మాట్లాడుతూ అర్హులైన కళాకారులందరికీ గుర్తింపు కార్డులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని, రాజకీయ జోక్యం లేకుండా పెన్షన్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. డప్పు కళాకారుల సమస్యలు తీర్చడంలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఒంగోలు రెండో పట్టణ సీఐ మేడా శ్రీనివాసరావు మాట్లాడుతూ డప్పు కళపై సమాజంలో ఇంకా ఉన్న చిన్నచూపును తొలగించేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని చెప్పారు. డప్పు కళను కాపాడడంలో డికెఎస్ చేస్తున్న సేవను ప్రశంసించారు. డప్పు కళాకారులకు బస్సు, రైలు రాయితీలు, ఇళ్లు, రెండెకరాల భూమి, రూ.10 లక్షల ప్రమాద బీమా, శిక్షణా కేంద్రాల ఏర్పాటు అవసరమని సభలో నినదించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురామ్ మాట్లాడుతూ డప్పు కళకు న్యాయం కావాలంటే ఐక్య పోరాటాలే మార్గమని పేర్కొన్నారు. సభలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజీ రాజు, ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, నాయకులు కత్తి యోబు తదితరులు పాల్గొన్నారు. మండలాల నుండి భారీ సంఖ్యలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.

ఎస్ఐ, ఏఎస్ఐలను సన్మానిస్తున్న దృశ్యం

ఉద్యోగోన్నతి పొందిన ఏఎస్ఐలకు సన్మానం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు ఏఎస్ఐలకు ఎస్ఐ లుగా పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగోన్నతి పొందిన ఎఎస్ఐలు సిహెచ్ రాము, ఎన్.కోటేశ్వరరావును మరియు ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్‌ను ఒంగోలు నగరంలోని స్టార్ లైట్ మెడికల్ అకాడమీ డైరెక్టర్ కెవిఆర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

కల నిజమాయెగా!

- 'మార్కాపురం జిల్లా' ఏర్పాటుకు కూటమి ప్రభుత్వ నిర్ణయం

- సర్వత్రా హర్షాతిరేకాలు

ప్రజాశక్తి-మార్కాపురం

ఎట్టకేలకు 'మార్కాపురం జిల్లా' కల నెరవేరింది. కొంత జాప్యం జరిగినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన నివేదికలో ఇతర ప్రాంతాల్లోని అదనపు జిల్లాలతో పాటు మార్కాపురం జిల్లా ప్రతిపాదన కూడా ఉంది. మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం లభించింది.

మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం లభించడంతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతల సంబరాలు

మార్కాపురం జిల్లా కేంద్రంగా అర్హత ఉంది. గతంలోనే జిల్లా ఏర్పాటు కావాల్సి ఉంది. ఈ ప్రాంత పాలకుల మెతకవైఖరితో గతంలో జిల్లా మార్కాపురం నోచుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో మార్కాపురం జిల్లా అవుతుందని ఆశించారు. గత ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఆదిమూలపు సురేష్ మార్కాపురం గడియారం స్తంభం సెంటరులో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ తరువాత 13 జిల్లాలు కాస్తా... 26 జిల్లాలు అయ్యాయి. అందులో మార్కాపురం జిల్లాకు అవకాశం దక్కలేదు. నల్లమల నుంచి సముద్ర తీరాన గల ఒంగోలు జిల్లా కేంద్రంతో పశ్చిమ ప్రకాశం ప్రజలు పరిపాలనా సౌలభ్యానికి నోచుకోలేదు. ప్రధానంగా రెవెన్యూ సమస్యలు స్థానికంగా పరిష్కరించలేకపోవడం, సుదూర ప్రాంతంలోని ఒంగోలుకు ప్రయాణించాల్సిన సందర్భాల్లో అనేక ఇబ్బందులు ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్నారు. ఓ విధంగా చెప్పాలంటే ఒంగోలు జిల్లా కేంద్రంతో ఈ ప్రాంత ప్రజలు విసిగివేసారారనే చెప్పాలి. ఈ ప్రాంత ప్రజల్లోనూ జిల్లాల పునర్విభన సమయంలో కసి పెరిగింది. అర్హత కలిగిన మార్కాపురం జిల్లాగా చేయకపోవడం ఏమిటని వైసిపి ప్రభుత్వాన్ని నిలదీసినంత పనైంది. ఈ క్రమంలో అప్పట్లో ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు వామపక్ష, కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రజా సంఘాలు మార్కాపురం జిల్లా కోసం రెండు నెలల పాటు ఉద్యమాన్ని కొన సాగించాయి. అన్ని వర్గాల ప్రజల మద్దతు లభించింది. ప్రభుత్వం స్పందించక పోవడంతో మార్కాపురం పట్టణంలో ఆరమణ నిరాహారదీక్ష కూడా చేపట్టారు. అప్పట్లో ప్రభుత్వం వద్దకు రాయబారం నడిపినా ఫలితం లేకపోయింది.

మార్కాపురం జిల్లా ప్రకటిస్తామని చంద్రబాబు కూడా ఎన్నికల్లో హామీగా ఇప్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చి.. ఏడాదిన్నర కాలం గడిచినా మార్కాపురం జిల్లాపై సరైన ప్రకటన రాకపోవడంతో ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు మరోమారు మార్కాపురం జిల్లా కోసం ఉద్యమాలకు పిలుపునిచ్చాయి. ఈ తరుణంలో మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయంలో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. మంత్రి ఉప సంఘం నివేదికను ఎట్టకేలకు సిఎం చంద్రబాబు ఆమోదించారు. 2026 జనవరి నుంచి మార్కాపురం జిల్లాగా కొనసాగుతుందని ప్రచారం జరుగుతోంది.

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సిఐటియు పిలుపు

ప్రజాశక్తి-చీమకుర్తి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను వెనక్కి తీసుకోవాలని కోరుతూ కార్మికులు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు. గ్రానైట్ క్వారీల వద్ద కార్మికులతో మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధరల అమలు చట్టం చేయాలని, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ-2025 బిల్లు వెనక్కు తీసుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు మేలు చేకూరే విధంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చినట్లు తెలిపారు. దీనివల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. పని గంటల పెంపు, సమ్మె హక్కు, యూనియన్ రిజిస్ట్రేషన్, బేర సారాలాడే హక్కు, ఉద్యోగ భద్రత కోల్పోతారని పేర్కొన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర నష్టంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి. వీరాంజనేయులు, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులతో గేట్ మీటింగ్లో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

రహదారి భద్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-చీరాల

రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని చీరాల మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎం వి ఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎజ్జనభారతి పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థినులతో ఏర్పాటు చేసిన అవ గాహన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లు వాహనం నడపడం చట్టపరమైన నేరమని స్పష్టం చేశారు. వాహన మోదకులు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిందేనని చెప్పారు. పత్రాలను పేపర్ రూపంలో కానీ, మొబైల్‌లో కానీ వెంట తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో చీరాల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

క్లీన్ నగరంగా 'ఒంగోలు'

- ఐటిసి సహకారంతో 'వావ్' ప్రాజెక్ట్

- కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరాన్ని క్లీన్ నగరంగా తయారు చేయటానికి సహకరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు నగర ప్రజలను కోరారు. ఒంగోలు నగరంలో పారిశుధ్య నిర్వహణ కోసం ఐటీసీ సంస్థ సహకారంతో నిర్వహించనున్న వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (డబ్లు.ఒ.డబ్లు) ప్రాజెక్టు అమలు చేసేందుకు స్వచ్ఛ మిత్రలు, శానిటేషన్ సెక్రటరీలు మరియు శానిటరీ ఇన్స్పెక్టర్లతో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు కమిషనర్ ఛాంబర్ నందు సన్నాహక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్ట్ కింద ఐటీసీ వారి సహకారంతో (డబ్లు.ఒ.డబ్లు) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలలో శానిటేషన్ గురించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడమే ఈ (డబ్లు.ఒ.డబ్లు) కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు. దీని ద్వారా ఒంగోలును క్లీన్ ఒంగోలు

మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

చేయవచ్చని తెలిపారు. దీని కోసం ఐటీసీ వారు సోషల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (సార్డ్) ద్వారా మన ఒంగోలు నగరంలో 30 మంది స్వచ్ఛ మిత్రలను నియమించారని తెలిపారు. క్లీన్ ఒంగోలు కార్యక్రమంలో భాగంగా జనవరి 2026 నుంచి వారంలో రెండు రోజులు బుధవారం మరియు ఆదివారం రెండు రోజులలో మాత్రమే పొడి చెత్తను సేకరించటం జరుగుతోందన్నారు. మిగిలిన 5 రోజులలో ఒక్క తడి చెత్తను మాత్రమే ప్రతి ఇంటి నుంచి సేకరించటం జరుగుతోంది అని కమిషనర్ తెలిపారు. ఈ మార్పులను ఒక నెల ముందుగానే ప్రజలకు తెలియజేస్తామని, కనుక ప్రజలందరూ కూడా ఈ మార్పులకు సహకరించాలని, మన ఒంగోలు నగరాన్ని క్లీన్ నగరంగా తయారు చేయటానికి సహకరించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల శానిటేషన్ గురించి ఐ.వి.ఆర్.యస్ ఫోన్ కాల్స్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకోవటం జరుగుతోందని, ఈ ఇన్స్పెక్టర్ల రిపోర్ట్ ప్రకారం మన ఒంగోలు నగరపాలక సంస్థ పనితీరు ఆశించినంత మేరకు లేదని, దీనికి గల కారణాలను కనిపెట్టి వాటిని అధిగమించటం ద్వారా వచ్చే నెలలో మన నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం పనితీరు మెరుగుపరుచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిని కమిషనర్ ఆదేశించారు.

సమావేశంలో మున్సిపల్ ఆరోగ్యాధికారి వైష్ణవి, శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబ్జి, ఇతర శానిటరీ ఇన్స్పెక్టర్లు, అన్ని సచివాలయాల శానిటరీ సెక్రటరీలు, స్వచ్ఛ మిత్రలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ మోయిన్

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-చీరాల : క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డీఎస్పీ మోయిన్ అన్నారు. చీరాల వైఏ ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం దత్తోపంత్ ఠేంగడి జాతీయ కార్మిక విద్యా అభివృద్ధి సంస్థ విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ జాబ్ మార్కెటింగ్ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ ఎం.డి. మోయిన్ విద్యార్థినులు ప్రణాళికతో, క్రమశిక్షణతో కృషి చేస్తే విజయం సాధించడం సులభమని సూచించారు. ప్రాంతీయ సంచాలకులు బి.వెంకట్రావు విద్య ఉన్నత స్థితికి తీసుకెళ్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.మురళి మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రత్నాపాప, ఐక్యూ ఏసీ ఇంచార్జ్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, కెరీర్ గైడెన్స్ సెల్ ఇన్‌ఛార్జి డాక్టర్ చిన్నా రావు, ఫెసిలిటేటర్ ఎస్.డి.మతీన్, అన్వేష్, రవీంద్ర, బషీర్, ఈశ్వరి రెడ్డి, స్కిల్ హబ్ ఇంచార్జ్ హరిక పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో 63 మంది ఎంపిక

ప్రజాశక్తి-చీరాల : వై.ఏ. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో మొత్తం 63 మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీకి 5 మంది, తిరుపతిలోని నియో లింక్ కంపెనీకి 9 మంది, శ్రీసిటీ తడలోని డైకిన్ కంపెనీకి 22 మంది, అలాగే హీరో కంపెనీకి 27 మంది విద్యార్థినులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి ఆఫర్ లెటర్లు అందజేశారు. ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.

సామాజిక తనిఖీ నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-పర్చూరు : పర్చూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం చీరాల డివిజన్లోని 13 మండలాలకు చెందిన స్కూల్ కాంప్లెక్స్ సీఆర్పీలకు మంగళవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని వసతులను, సౌకర్యాలను మరియు విద్యార్థుల సామర్థ్యాలను లీఫ్ యాప్‌లో సోషల్ ఆడిట్ ద్వారా నివేదించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎల్ఎస్ కోఆర్డినేటర్ సత్యసాగర్, సమగ్ర శిక్ష సీఎంవో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించిన బిర్సా ముండా జయంతి వేడుకల నిర్వహణ, బడిబయట పిల్లల సర్వే, పాఠశాలలో నిర్వహించే అనేక కార్యక్రమాలలో సిఆర్పీలు ప్రధాన పాత్ర పోషించి జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచారని తెలపారు. లీఫ్ యాప్‌లో డ్రాప్ బాక్స్ వివరాలను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎ.ఉమా వెంకట మహేశ్వరరావు, గద్దె రమేష్ మాస్టర్ ట్రైనర్స్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఏ.శివ కోటేశ్వరరావు, పివి.రామయ్య, ఉర్దూ ఏఎంఓ ఖాసీం, చీరాల డివిజన్‌లోని 13 మండలాల కాంప్లెక్స్ సీఆర్పీలు పాల్గొన్నారు.

యాంటిబయాటిక్స్ వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-రేపల్లె : ప్రపంచ యాంటి మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాల సందర్భంగా మండలంలోని లంకెవాని దిబ్బ కమ్యూనిటీ హాల్లో యాంటిబయోటిక్స్ వాడకంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్.సురేశ్ బాబు, ఎస్.కె. కౌసర్, ఎఫ్.డి.ఓ, డాక్టర్ ఎ.ప్రవీణ్ కుమార్, వి.ఎ.ఎస్ ఎన్. పి. చంద్రశేఖర్ , జె.కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్. సురేశ్ బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యాంటిబయోటిక్స్ అనవసర వినియోగం ప్రజా ఆరోగ్యానికి పెద్ద సవాలుగా మారిందన్నారు. సాధారణ రుగ్మతలకు కూడా అధిక శక్తి ఉన్న యాంటిబయోటిక్స్ వాడటం, వైద్యుల సలహా లేకుండా మందులు తీసుకోవడం, మధ్యలో కోర్స్ నిలిపివేయడం వంటి చర్యల వల్ల డ్రగ్ రెసిస్టెన్స్ ఏర్పడి, మందులు పనిచేయని స్థితి వస్తుందని తెలిపారు. యాంటిబయోటిక్స్ తప్పుగా వాడటం కొత్త ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. వైద్యుని సూచనల మేరకే యాంటిబయోటిక్స్‌ను వాడాలన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పంగులూరు

గ్రామీణ మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం అని ఎంపీడీవో కె.స్వరూప రాణి అన్నారు. మంగళవారం పంగులూరులోని వెలుగు కార్యాలయంలో జెండర్ కమిటీ సభ్యులు, గ్రామ సంఘం అధ్యక్షులు, వివోఏలతో జరిగిన సమావేశంలో స్వరూప రాణి మాట్లాడారు. మహిళల కోసం, మహిళా సాధికారత కోసం భారత ప్రభుత్వం ఎన్నో చట్టాలు, పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. మహిళల హక్కులు కాపాడటం, వారిని సమాజంలో పురుషులతో సమానంగా చూడటం ఈ చట్టాల ముఖ్య ఉద్దేశం అన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు స్వీయ సాధికారికను సాధించేందుకు, ఈ చట్టాలు పథకాలు సహాయపడతాయని ఎపిఎం కోటేశ్వరరావు అన్నారు. అంతకుముందు మహిళలు సాధికారిక సాధించేందుకు ముందడుగు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయప్రద, హైకోర్టు లాయర్ సూర్య, జెండర్ కమిటీ సభ్యులు, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

పర్చూరు : పర్చూరు వెలుగు కార్యాలయంలో నయీ చేతన్ 4.0 ముందడుగు జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఏపీఎం రామకృష్ణ మాట్లాడుతూ కార్యక్రమం నవంబర్ నుంచి డిసెంబర్ 23 వరకు ప్రతి గ్రామంలో షెడ్యూలు వారీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మహిళ జీవనోపాధిని బలోపేతం చేయడం, ఆర్థిక సాధికారిత ప్రేరణ శక్తులుగా బలోపేతం చేయడం స్త్రీ పురుషులు సమానత్వాన్ని ప్రతిబింబించే జీవనోపాదుల అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మహిళలతో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సహాయకులు నారాయణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ దీప, సిసిలు శ్రీనివాస మూర్తి, విజయ్ కుమార్, నరసింహారావు, అకౌంటెంట్ ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ జెండర్ వివక్షకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి జెండర్ ప్రచారం కోసం కార్యాచరణ ప్రణాళిక ఈనెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు ఒక నెల రోజుల పాటు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రామ సమాఖ్య అధ్యక్షులకు, వివోఏలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆర్థిక సాధికారతలో మహిళల పాత్ర మహిళల ఆర్థిక సాధికారతకు ప్రేరక శక్తులుగా మహిళా జీవనోపాధులను బలోపేతం చేయడంలో ఉన్న ప్రధాన అడ్డంకులు, ముందుకు సాగే మార్గాలు, స్త్రీ పురుష సమానాత్వాన్ని ప్రతిబింబించే జీవనోపాదులపై అవగాహన కల్పించారు. అనంతరం ఏపీఎం శ్రీమన్నారాయణ, గ్రామ సంఘం అధ్యక్షులు, వివోఏలచే జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే జెండర్ పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాపూరి వెంకట లలిత కుమారి, ఎంపీడీవో సాతులూరి వెంకట రమణ, ఏవో సిహెచ్ జలజ, మండల డిప్యూటీ ఎంపీడీవో విజయబాబు, ఏఎన్ఐ చేబ్రోలు రామకృష్ణ, సూపర్‌వైజర్ సునీత, జనరల్ మండల సమాఖ మరియు ఎఫ్‌బిఓ అధ్యక్షులు ధనలక్ష్మి, ఝాన్సీలక్ష్మి, స్థానిక వెలుగు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లెలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

అద్దంకి : మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరానగర్‌లోని అంగనవాడీ కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. స్త్రీలపై అత్యాచారాలు, గృహహింసలు, లైంగిక వేధింపులు ఎక్కువ వుతున్నాయన్నారు. స్త్రీల ఆత్మహత్యలను అరికట్టే ప్రయత్నంలో భాగంగా స్త్రీలకు గల హక్కులు, హింసకు గురైనప్పుడు చట్టం ద్వారా వారు పొందగల సదుపాయాలు, చట్టాల గురించి మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయ సహాయకులు టి.మార్త శ్రీను, షేక్ మహమ్మద్ రఫీ, అంగన్వాడీ ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

కారంచేడు: సమాజంలో బాల్య వివాహాలను రూపుమాపాలని తహశీల్దార్ నాగరాజు అన్నారు. మండల మహిళా సమైక్యలో జండర్‌పై అవగాహన సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ముఖ్యమైన గౌరవం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మోహన్‌రావు, సూపర్‌వైజర్‌లు, సీసీలు, వివోఏలు, మండల సమైక్య ఓబి పాల్గొన్నారు.

రేపల్లె: జెండర్ ఆధారత వివక్షతకు వ్యతిరేకంగా రేపల్లె మండల సమైక్య కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ లింగ ఆధారిత వివక్షపై పోరాటం, నివారణ చర్యల బలోపేతంపై పౌరుల్లో బాధ్యత పెరగాలన్నారు. ప్రచార పోస్టర్‌ను శివప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొలసాని రాము, ఏపీఎం గోపీచంద్, సిసి పూర్ణ, మహిళలు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల సమాఖ్య మరియు 36 గ్రామ సమాఖ్యలలో నయీ చేతనకు సంబంధించి ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ర్యాలీలో ఎస్సై అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు బాలికలు స్వేచ్ఛగా భద్రంగా జీవించే పరిస్థితిలు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం త్యాగరాజు, ఈఓపిఆర్డి కేజిఏ శ్రీనివాసన్, సీసీ వెంకయ్య, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం: మండల కేంద్రంలో సమైక్య కార్యాలయంలో మంగళవారం మస్తాన్ రావు అధ్యక్షతన మండల సమాఖ్య ఈసీ సభ్యులకు జెండర్ ఆధారిత హింస, వివక్ష, మరియు మహిళల ఆర్థిక సాధికారత గురించి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో నాగలక్ష్మి పాల్గొని మాట్లాడారు. లింగ అసమానతలు, హింస, వివక్షతపై అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో శేషు గోపాలం, శోభా చందు, సూపర్‌వైజర్, సీసీలు శేషుగిరి, గాంధీ, శేషావతారం, బాబురావు అకౌంటెంట్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-చీరాల

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆదేశాల మేరకు మంగళవారం చీరాల మునిసిపల్ కౌన్సిల్ హాలులో వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్, ఎమినిటీ వెల్ఫేర్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ మేస్త్రులకు సామర్థ్యాల పెంపుపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ మించాల సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి శిక్షణ ప్రారంభించారు. అయితే శానిటేషన్‌కు సంబంధించిన ఈ కీలక శిక్షణ సమావేశానికి బాధ్యత వహించాల్సిన మునిసిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ గైర్హాజరు కావడం చర్చనీయాంశమైంది. మున్సిపల్ కార్యాలయంలోనే తిరుగుతున్నప్పటికీ శిక్షణకు హాజరుకాలేదన్న ఆరోపణలు వినిపించాయి. దీంతో వ్యర్థాల నిర్వహణపై శిక్షణ సరే.. శిక్షణలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎక్కడ అని సచివాలయ సిబ్బందిలో చర్చ జరిగింది. సచివాలయ సిబ్బందికి శానిటేషన్‌పై అవగాహన కల్పించాల్సిన అధికారి శిక్షణను పట్టించుకోకపోవడంపై చైర్మన్ సాంబశివరావు, అధికారులు అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా చైర్మన్ సాంబశివరావు మాట్లాడుతూ పురపాలక సంఘాల అభివృద్ధిలో ఘన వ్యర్థాల నిర్వహణ కీలకమని, చెత్తను వర్గీకరించి ఇవ్వడం అలవాటు చేస్తే స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ చీరాల లక్ష్యాన్ని చేరుకోవడం సులభమని తెలిపారు. చెత్తలోనే సంపాదన దాగి ఉందని, శిక్షణ పొందిన సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా పనిచేస్తున్న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌కు చెందిన రిసోర్స్ పర్సన్లు మదురిమ, తిరుపతిరావు ఘన వ్యర్థాల నిర్వహణ, ఎంఎస్‌డబ్ల్యూస్ రూల్స్ 2016పై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్విరాన్మెంట్ డి.గీతాశ్రీ, వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, వార్డు ఎమినిటీ, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు

మట్టి లేని మొక్క సాగుకు ఆదరణ

ప్రజాశక్తి-బాపట్ల : వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మట్టి లేకుండా నీటి ఆధారిత పోషక ద్రావణాలను ఉపయోగించి మొక్కలను పెంచే (హైడ్రోపోనిక్స్) విధానంపై వ్యవసాయ విద్యార్థులు దృష్టి సారించాలని బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డిడి స్మిత్ అన్నారు. మంగళవారం వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన హైడ్రోపోనిక్స్ సాంకేతిక సాగు పరికరాల వినియోగంపై శిక్షణత కార్యక్రమంలో స్మిత్ మాట్లాడారు. ఈ విధానంలో, మొక్కల వేర్లు నేరుగా ఖనిజ పోషకాలను కలిగి ఉన్న నీటిలో ఉంటాయన్నారు. పెర్లైట్, కొబ్బరి పీచు వంటి నిష్క్రియ మాధ్యమం ఉపరితలంపై పెరుగుతాయన్నారు. మట్టి లేని మొక్క సాగు పద్ధతితో నీటి వినియోగం తగ్గుతుందన్నారు. దీనికి మంచి ప్రజాదరణ లభిస్తుందన్నారు. ఈ విధానం వేగంగా మొక్కల పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. పరిమిత ప్రదేశంలో సాగు చేయవచ్చన్నారు. ఇంటి బాల్కనీలో, పెరటి తోటలో, మిద్దె పైన పాలీహౌస్‌లో పంటలు పండించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కె.కృపావతి, కెవిఎన్ రామిరెడ్డి, బి. శ్రీనివాసుల రెడ్డి, విష్ణు వర్ధన్, ఎం.కారుణ్య, పద్మ తులసి, జి.రవిబాబు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి : చెరుకుపల్లి పాఠశాలలో మండల అకడమిక్ ఫోరం సభ్యుల బృందం విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఎంఈఓ పి.లాజర్ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించి రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అకడమిక్ ఫోరం సభ్యులు వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, సుబ్బారావు, ఉపాధ్యాయులు ఎం.సాంబయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రమాద హెచ్చరిక బోర్డు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి-బాపట్ల : ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బాపట్ల-కర్లపాలెం రహదారి మార్గంలో ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక సంఖ్యలో రహదారులపై రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆర్గనైజేషన్ సభ్యులు భీమా కోటేశ్వర ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. బాపట్ల శివారు నలుమూలల్లో ఈ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ, కోశాధికారి జోగి సువర్ణరాజు, విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మ రావు, పెద్దమల్లు శ్రీకాంత్, సుబ్బారావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 26 నవంబర్ 2025

అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-చీరాల

అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని కోరుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్ నాయకులు బి.శ్రీనివాసరావు మాట్లాడారు. అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేసి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఏలూరు ఆర్టీసీ అవుట్లెట్ పెట్రోలు బంక్ కుంభ కోణంపై జ్యూడిషియల్ విచారణ జరిపించాలని కోరారు. ఏలూరు పెట్రోల్ బంకు 2021లో ప్రారంభం నుండి ఇప్పటివరకు 83 లక్షల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. అవినీతిలో ఏ సంబంధమూ లేకుంటే రూ.50 లక్షలు రికవరీ ఎందుకు చెల్లించారని ప్రశ్నించారు. మిగిలిన రూ.30 లక్షలు ఎందుకు రికవరీ

రేపల్లెలో నిరసన చేపట్టిన ఆర్టీసీ ఉద్యోగులు

చీరాల డిపోలో ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

చేయలేదన్నారు. సంబంధం లేని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్యను అక్రమంగా సస్పెండ్ చేశారని అన్నారు. కేఎంపిఎల్ పేరుతో డ్రైవర్లపై వేధింపులు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.బాబురావు ఎం.పి.కొండయ్య ఎస్‌డబ్ల్యూ ఎఫ్ నాయకులు కెబికే రెడ్డి, భాష వెంకటేశ్వర్లు, రామ్మోహన్‌రావు, జయరావు, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు పోతురాజు, ఐఎల్‌టిడి ఫెడరేషన్ నాయకులు పి.కాలేశా, నీలాంబరం, జైవివి నాయకులు, డి.నారపరెడ్డి పాల్గొన్నారు.

రేపల్లె: రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్లను నిరసిస్తూ రేపల్లె డిపో వద్ద స్టాఫ్ వర్కర్ ఫెడరేషన్ నిరసన చేపట్టారు. ఏలూరు డిపోకి సంబంధించి పెట్రోల్ బంకులో జరిగిన అవకతవకలకు సంబంధించి అసలు దోషులను వదిలి సంబంధంలేని సిబ్బందిని విధుల నుంచి అన్ని రకాల న్యాయప్రమాణాలకు విరుద్ధంగా చేసినా సస్పెన్షన్ రద్దుచేయాలని రేపల్లె ఆర్టీసీ గ్యారేజ్ ముందు ఎస్‌డబ్ల్యూఎఫ్ రేపల్లె కమిటీగా నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో ఎస్డబ్ల్యూఎఫ్ రేపల్లె డిపో కమిటీ కార్యదర్శి ఎన్.వి.సాగర్ మాట్లాడుతూ ఏలూరులో ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు సుందరయ్యను కక్ష సాధింపు చర్యతో విధుల నుంచి సస్పెన్షన్ చేశారన్నారు. స్టాఫ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఈ సస్పెన్షన్‌ను తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆర్టీసీ సిబ్బందికి రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు శివప్రసాద్, సురేష్, రాజబాబు, నాగరాజు, దేవరాజు, సుబ్బారావు, సాంసన్, భాస్కరరావు, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : ఏలూరు ఆర్టీసీ డిపో అవుట్ లెట్‌లో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని కోరుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య బాపట్ల జిల్లా ప్రజా రవాణా అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ చేబ్రోలులో రేపల్లె డిపో డ్రైవరు అడిగొప్పల సత్యనారాయణపై జరిగిన దాడికి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఫెడరేషన్ నాయకులు మున్నంగి కుమార్, జి.సత్యనారాయణ, ఎస్.యోగానంద్ పాల్గొన్నారు.

పిఆర్సీ కమిటీ వేయాలి

ప్రజాశక్తి-బాపట్ల: ప్రభుత్వం పీఆర్సీ కమిటీని వేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం బాపట్ల మండల ఎస్‌టియు నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా ఎస్టియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. 2018 పిఆర్సీ బకాయిలు విడుదల చేయాలన్నారు. 2023 జూలై నుండి పిఆర్‌సి ఇప్పటివరకు అమలు చేయలేదు. ఐఆర్ ప్రకటించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌టియు మండల శాఖ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎస్.టి.యు బాపట్ల మండల శాఖ నూతన అధ్యక్షుడిగా ఎ.వి.నారాయణ, ప్రధాన కార్యదర్శిగా పీలా శివాంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా యడం కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడుగా చెల్లి రత్నరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పివి నాగరాజు, జిల్లా అదనపు ప్రధాన నూర్ భాషా సుభాని, రాష్ట్ర కౌన్సిలర్ జి.ఉదయ్ శంకర్ పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-బాపట్ల

యువకులు ఎంపిక చేసుకున్న రంగంలో వృత్తి నైపుణ్యం పెంచుకుంటే దేశవిదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందగలరని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆనంద్ సత్య పాల్ అన్నారు. మంగళవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అనే అంశంపై పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సదస్సుకు ఆనంద సత్యపాల్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికి అనేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. యువత సామాజిక మాధ్యమాలతో కాలక్షేపం చేస్తూ సమయం వృధా చేయకుండా లక్ష్యం వైపు కృషి చేసి ఫలితం సాధించాలన్నారు. జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం ద్వారా నియోజకవర్గ కేంద్రాల్లో టైలరింగ్ డేటా ఎంట్రీ వంటి విభాగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఆనంద్ సత్యపాల్

ప్రతి నియోజకవర్గంలోనూ జాబ్ మేళాలు నిర్వహిస్తూ వివిధ కంపెనీలలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.సుమధురవాణి, రెడ్‌క్రాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీఎస్ నారాయణ భట్టు, డిపిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్లు వి.భగవాన్ దాస్, నూతలపాటి శ్రీలత, యువకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

ప్రజాశక్తి-పంగులూరు

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని తూర్పుతక్కెళ్ళపాడు, తూర్పు కొప్పెరపాడు గ్రామాల్లో రైతులతో ఆయన మాట్లాడారు. సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా భూసారం పెరుగుతుందని, పంటలపై పురుగుమందులు, ఎరువులు వాడకం తగ్గించుకోవచ్చని ఆయన సూచించారు. అధునాతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందడం గురించి సుబ్బారెడ్డి రైతులకు వివరించారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాలను రైతులకు వివరించి వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలిపారు. ఈనెల 29వ తేదీ వరకు ఇంటింటికీ రైతన్న మీకోసం కార్యక్రమం గురించి రైతులకు వివరించేందుకు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు సిబ్బంది తిరుగుతున్నారని, ప్రతి రైతు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎనికపాటి శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయకులు పిలుప్ రాజు, రైతులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మండలంలోని కోనేటిపురంలో నేల ఆరోగ్యం మరియు సారవంతమైన నేల పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్లజిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సెలైన్ వాటర్ స్కీమ్ శాస్త్రవేత్త మధువాణి మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన నేల యొక్క ఆవశ్యకతను వివరించారు. నేల సారవంతం చేయటానికి ఆర్గానిక్ ఎరువులు సాగు చేయాలన్నారు. డి.ఎ. ఓ మాట్లాడుతూ మండలంలో వరి కోతకి వచ్చి ఉన్నందున ప్రతీ రైతూ రైతు సేవా కేంద్రాల ద్వారా దాన్యం అమ్ముకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకి సూచించారు. మండలంలో రైతన్న మీ కోసం కార్యక్రమం యొక్క పురోగతిని పర్యవేక్షించడానికి సూరేపల్లిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటరు అచ్యుత రాజు, రేపల్లె ఏడి లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి అన్నపూర్ణ

యద్దనపూడి: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్నా మీకోసం ఇంటి ఇంటి క్యాంపెయిన్ జరుగుతుందని మండల వ్యవసాయాధికారి కుమారి తెలిపారు. గన్నవరంలో జరిగిన కార్యక్రమంలో నల్లపనేని రంగయ్య చౌదరి, ఎంపీటీసీ జి. సతీష్, పోలూరులో రావిపాటి సీతయ్య వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి: ఉద్యాన పంటలతో అధిక ఆదాయం పొందవచ్చని అద్దంకి ఉద్యాన అధికారిణి ఎస్.దీప్తి అన్నారు. మండలంలోని వెంకటాపురం, విప్పర్లవారిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన పంటలు డ్రాగన్ ఫ్రూట్, జామ, కొబ్బరి సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, సర్పంచ్ బోనిగల శాంతమ్మ పాల్గొన్నారు.

చెరుకుపల్లి: నీటి భద్రత, డిమాండ్ ఉన్న పంటల సాగు వ్యవసాయంలో సాంకేతికతను ఉపయోగించుట, పండిన పంటలను ప్రాసెసింగ్ చేసి నాణ్యమైన ధరలకు విక్రయించుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రూపొందించిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కె.అన్నపూర్ణ రైతులకు తెలిపారు. ఇటీవల ప్రభుత్వ నూతనంగా ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం మరియు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిధిలోని రాజోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ అచ్యుతరాజు, ఎస్ డబ్ల్యూ ఎస్.శాస్త్రవేత్త మధు తదితరులు పాల్గొని రైతులకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలను వివరించారు. ప్రభుత్వం ప్రతి రైతు వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి సందేశం మరియు సాగులో మార్పు కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. డాట్ సెంటర్ కోఆర్డినేటర్ (ఏరువాక కేంద్రం) అచ్యుత రాజు మాట్లాడుతూ రబీలో సాగు చేసుకోవాల్సిన అపరాల రకాలు గురించి తెలిపారు. రేపల్లె ఏడీఏ ఏ.లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎండి ఫరూక్, వ్యవసాయ విస్తరణ అధికారి కె.ప్రియాంక, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీ దుర్గ పాల్గొన్నారు.

అవార్డు అందకుంటున్న డాక్టర్ గోపాలరావు

'సెయింట్ ఆన్స్' అధ్యాపకుడికి జాతీయ అవార్డు

ప్రజాశక్తి-వేటపాలెం : సెయింట్ ఆన్స్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ టి.గోపాల రావు జాతీయ స్థాయి ఆవార్డు సాధించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీ మంతుల లక్ష్మణరావు సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ఫా ఇంటర్నేషనల్ పబ్లికేషన్స్, న్యూఢిల్లీ సంస్థ ఇటీవల ప్రకటించిన జాతీయస్థాయి అవార్డులలోనూ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకుడు డాక్టర్ టి.గోపాలరావు డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్ అవార్డు మరియు అకడిమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భముగా మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మి తులసి చావలి, మొదటి సంవత్సరం ఇన్‌చార్జి ఎస్.అమరనాథ్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-బల్లికురవ : మండలంలోని వల్లాపల్లిలో మంగళవారం అద్దంకి ఎక్సైజ్ ఎస్సై హర్షవర్ధన్ రెడ్డి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గొలుసు దుకాణంపై దాడి చేసి పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన మేదర ముత్యాలు తన నివాస గృహంలోనే గొలుసు దుకాణం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేసి నిర్వాహకుడుని అరెస్టు చేసి అద్దంకి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారి సమాచారం తమకు అందజేయాలని, ఎవరైనా గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు

క్షుద్ర పూజల కలకలం

ప్రజాశక్తి-ఇంకొల్లు : ఇంకొల్లులో క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్ల కలకలం రేపాయి. ఇంకొల్లు పావులూరు రోడ్డులో రావి చెట్టు డొంకలో పొలాలకు వెళ్లే దారిలో క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. ఆ ప్రాంతంలో నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, ముగ్గుతో గీసిన గీతలు, బొమ్మ మట్టి కుండెలుతో పాటు తాటి మట్టలతో మంట వేసి ఉంది. గతంలోనూ నాగార్జున సాగర్ కాల్వకట్టపై ఇంకొల్లు-పావులూరు రోడ్డులో ఆర్టీసీ డిపో స్థలం లోనూ ఇలాగే జరిగింది. ప్రతీయేటా రెండు, మూడు సార్లు ఇ లాంటి పూజలు చేసినట్లు రైతులు గుర్తించారు. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జనసంచారం, పొలాలు వెళ్లే దారి కావడంతో రైతులు, ప్రజలు నిత్యం సంచరిస్తూ ఉంటారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-రేపల్లె : స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం కోసం గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని గిరిజన గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలు, మినీ గురుకుల పాఠశాలల్లో చదివే బాలురు మరియు బాలికలు అర్హులని బాపట్ల జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న బాలురు, బాలికలు పాఠశాల హెచ్.ఎం. నుంచి ధృవీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థినులు వారు చదువుచున్న పాఠశాల ప్రధానాచార్యులతో ధృవీకరణ పత్రం తీసుకొని సెలెక్షన్స్‌కు హాజరు కావాలని కోరారు. వివరాల కోసం స్పోర్ట్స్ సెలక్షన్స్, ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల పి.టి.జి- బాలురు, 95738 79433, 9908169358, 8179683770, పి.టి.జి- బాలికలు 8106979149, 7337278997, 9989647238, 8008711980 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

భూ వివాదంలో

దళిత యువకుడిపై దాడి

ప్రజాశక్తి-కనిగిరి

భూవివాదం నేపథ్యంలో దళిత యువకుడిపై టిడిపి నాయకులు దాడి చేసిన ఘటన కనిగిరి మండలం, తక్కెళ్లపాడులో మంగళవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. తక్కెళ్లపాడుకి చెందిన దళితుడైన ఎం.ప్రవీణ్‌కి తక్కెళ్లపాడు గ్రామంలో సర్వేనెంబర్ 17/6 లో 1.28 ఎకరాల భూమి ఉంది. ఎన్నో ఏళ్లుగా ఆ భూమిని వారి కుటుంబం సాగు చేసుకుంటుంది. అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ప్రవీణ్‌కు చెందిన భూమిలో కొద్దిరోజుల క్రితం మట్టి తోలించడంతో వివాదానికి దారి తీసింది. 'మట్టి ఎందుకు తోలావు.?' అని ప్రశ్నించినందుకు తనపై దాడి చేశారని ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమదని, నీకు దిక్కున్న చోటు చెప్పుకోవాలని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో గాయపడిన ప్రవీణ్ కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ప్రవీణ్‌ను దళిత సంఘాల నాయకులు కలిసి పరామర్శించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు గ్రూపుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని, డి.ఎస్.పి ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు.

ప్రవీణ్‌ను పరామర్శిస్తున్న దళిత సంఘాల నాయకులు

ప్రభుత్వ పథకాలను

ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- అనునిత్యం ప్రజల్లో ఉండాలి
- బూత్ స్థాయి నుండి సమన్వయంతో పని చేయాలి
- ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఆగని ఒంగోలు అభివృద్ధి
- టిడిపి శ్రేణులకు ఎమ్మెల్యే దామచర్ల దిశానిర్దేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'అనునిత్యం ప్రజల్లో ఉండాలి, బూత్ స్థాయి నుండి క్లస్టర్ ఇన్‌చార్జ్ వరకు సమన్వయంతో పని చేస్తూ ఒంగోలు నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి' అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు సూచించారు. మంగళవారం ఉదయం ఒంగోలు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నగర పరిధిలోని క్లస్టర్, డివిజన్ అధ్యక్షులకు ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాడర్‌కు దామచర్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒంగోలు నగరంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎన్నడూ లేని విధంగా నగరం సుందరంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఒంగోలు నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. బూత్ స్థాయి నుండి క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల వరకు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, వార్డు సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో ముందుకెళుతూ డివిజన్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నేతల సమన్వయం లోపిస్తే ఆయా డివిజన్లలో అభివృద్ధి కుంటుపడుతుందన్న విషయం అందరూ గ్రహించాలని కోరారు. త్వరలో స్థానికసంస్థల ఎన్నికల వస్తున్న క్రమంలో ప్రభుత్వ పథకాలను విరివిగా ప్రజల్లో తీసుకెళ్లాలని సూచించారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని క్యాడర్‌కు దామచర్ల సూచించారు. కార్యక్రమంలో ఒంగోలు ఏఎంసి ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, నగర అధ్యక్షులు బండారు మదన్, ఏఎంసి మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

సైనిక్ స్కూల్ ఏర్పాట్ల పరిశీలన

నెక్స్ట్ జెన్‌ను సందర్శించిన జేసీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఒంగోలు శివారులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను మంగళవారం సందర్శించారు. ఈ ప్రాంగణంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. నిబంధనల మేరకు సౌకర్యాలు ఉన్నవో, లేవో పరిశీలించి ప్రభుత్వానికి కలెక్టర్ నేతత్వంలోని కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జెసి ఈ స్కూలును సందర్శించారు. ఆయన వెంట కలికిరి సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ సిఎస్‌పరదేశి, నవోదయ స్కూల్ ప్రిన్సిపల్ శివరాం, జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్ కుమార్, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, అధికారులు ఉన్నారు.

నెక్స్ట్ జెన్‌ను పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయండి

అధికారులకు జేసీ గోపాలకృష్ణ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఒలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈ ప్రక్రియలో సచివాలయ ఉద్యోగులు కూడా ఉండటత ఇతర కార్యక్రమాల పేరుతో ఎస్ఐఆర్. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. ఎస్. ఐ.ఆర్. కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. 2002 నాటి జాబితాతో సరిపోల్చుతూ మ్యాపింగ్ చేయాలని సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఈ దిశగా పర్యవేక్షించాలని జిల్లా పరిషత్ సిఈఒ బి. చిరంజీవి, డిపిఒ ఎం.వెంకటేశ్వరరావుకు సూచించారు.

మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

'నయి చేతన' అవగాహన క్యాంపెయిన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మార్పుకోసం ముందడుగు–వికసిత గ్రామీణ భారతం కోసం మహిళలే ముందుండాలి అనే సందేశంతో 'నయి చేతన 4.0' కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రగతి భవనంలో 'నయి చేతన 4.0 – నూతన చైతన్యం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సంస్థలోని సిబ్బందితో జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 25 నవంబర్ నుండి 23 డిసెంబర్ వరకు నాలుగు వారాలపాటు మహిళల కోసం అవగాహన క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సివిల్ సర్వీసుల ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ప్రభుత్వ ప్రాయోజిత ఉచిత శిక్షణ పొందడానికి గిరిజన అభ్యర్థులు ముందుకు రావాలని జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఎల్.వరలక్ష్మి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా నివాసితులు మరియు డిగ్రీ పూర్తి చేసిన యస్.టి వర్గానికి చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం కేంద్రాలలో శిక్షణ అందించబడుతుందన్నారు. ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తులను పంపుకోవాలన్నారు. 27వ తేదీ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 30వ తేదీన స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.

బండ్లమూడి దళితులకు న్యాయం చేయాలి..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

చీమకుర్తి మండలం బండ్లమూడి దళితులపై జరిగిన దాడి ఘటనపై న్యాయం కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. దళితులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన నాయకులు, మారణాయుధాలతో దాడి చేసిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరారు బండ్లమూడి ఎస్సీలపై పెట్టిన కౌంటర్ కేసు ఎత్తివేయాలని, చీమకుర్తి సిఐను సస్పెండ్ చేసి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత దళిత కుటుంబాలకు ఇంటి స్థలం, రెండు ఎకరాల భూమి, ఒక ఉద్యోగం కల్పించాలని, బండ్లమూడి ఎస్సీ కాలనీలో ప్రత్యేక రేషన్ షాపు ఏర్పాటు చేయాలని కోరారు. బాధితులకు తక్షణ రక్షణ కల్పించి నేరస్థులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డిఎస్‌పిని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మున్నంగి నాగరాజు, ఎంఎస్‌పి జాతీయ నాయకులు కె విశ్వనాథ్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి రాజు మాదిగ ఉన్నారు.

బీచ్ రోడ్డు నిర్మాణానికి నిధులివ్వండి

కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రికి ఎంపీ మాగుంట వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సాగర్ మాల ప్రాజెక్ట్‌లో ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలంలో రూ.21 కోట్లతో బీచ్ రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌ను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. మంగళవారం ఢిల్లీ లో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాగర్ మాల ప్రాజెక్ట్‌లో 21 కోట్ల అంచనా వ్యయంతో "కొత్తపట్నం మండలంలోని గుండమాల నుండి మడనూరు (వయా) కె.పల్లిపాలెం, ఈతముక్కల వరకు బీచ్ రోడ్డు నిర్మాణం" పనులకు అనుమతివ్వాలని ఎంపీ మాగుంట కోరారు. ఈ విషయమై కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జల మార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సానుకూలంగా స్పందించారు.

కేంద్ర మంత్రికి లర్జీ ఇస్తున్న మాగుంట

కరుణకుమారికి రూ.5 లక్షల ప్రోత్సాహం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత జట్టు అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ బాలికల అంధుల రెసిడెన్షియల్ విద్యార్థిని పంగి కరుణ కుమారికి కిషోర్ గ్రానైట్స్ అధినేత గొట్టిపాటి హర్ష రూ.5 లక్షల ప్రోత్సాహం ప్రకటించినట్లు రాష్ట్ర దివ్యాంగుల మరియు వయోవద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో కరుణకుమారి చూపిన ప్రతిభకు ప్రోత్సాహంగా గొట్టిపాటి హర్ష రూ.5 లక్షల ప్రోత్సాహం ప్రకటించినట్లు పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని, గొట్టిపాటి హర్షకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియ జేస్తున్నానని మంత్రి వీరాంజనేయస్వామి అన్నారు.

ఐఎంఏ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా నాగయ్య నాయుడు, ఆనంద్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ ఏ.నాగయ్య నాయుడు, డాక్టర్ ఎం.ఆనంద్, కోశాధికారిగా డాక్టర్ కె.సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల కమిషన్ డాక్టర్ మన్నే వీరయ్యచౌదరి ఆధ్వర్యంలో ఒంగోలు ఐఎంఏ హాలులో ఎన్నికలు మంగళవారం జరిగాయి. .ఎన్నికల కార్యక్రమాన్ని ఐఎంఏ రాష్ట్ర సంయుక్తకార్యదర్శి డాక్టర్ జాలాది మణిబాబు పర్యవేక్షించారు. కొత్త కార్యవర్గాన్ని సీనియర్ వైద్యులు డాక్టర్ శివసీతారామయ్య డాక్టర్ అపర్ణ, డాక్టర్ స్నేహ, డాక్టర్ స్వాతి, డాక్టర్ ప్రశాంతి, డా.రంగనాథ్‌బాబు అభినందించారు.

ఐఎంఏ కార్యవర్గాన్ని అభినందిస్తున్న వైద్యులు